ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఏలూరు
జిల్లా వార్తలు
5
గురువారం 6 జూన్ 2024



7

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి..
'ఎవరు గెలిచినా మీదే గెలుపు' లక్కీడ్రా విజేతలు
- మొదటి బహుమతి విజేతకు రూ.10,000





అధినేతలకు అభినందనలు

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో విజయం సాధించిన అభ్యర్థులు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని బుధవారం మంగళగిరి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల టీడీపీ అధ్యక్షులు మంతెన రామరాజు, గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యేలుగా గెలిచిన పితాని సత్యనారాయణ, నిమ్మల రామానాయుడు, ఆరిమిల్లి రాధాకృష్ణ, చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి, కొలుసు పార్థసారథి చంద్రబాబును కలిసినవారిలో ఉన్నారు.

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను బుధవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలో విజయం సాధించిన శాసన సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బొమ్మిడి నాయకర్, పత్సమట్ల ధర్మరాజు, పులపర్తి రామాంజనేయులు, బొలిశెట్టి శ్రీనివాస్, చిర్రి బాలరాజు, పార్టీ కార్యకర్తలు పవన్ కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు.

కూటమి హిట్.. ఫ్యాన్ ఫట్!

కూటమి సునామి ముందు గత రికార్డులే చెల్లాచెదురయ్యాయి. ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాల్లో అంచనాలకు మించి లెక్కలు తిరగబడ్డాయి. ఎవరు ఊహించని రీతిలో ఓట్ల సునామి అన్ని ప్రాంతాలను తాకింది. ఆఖరికి బూత్‌ల వారీగా లెక్క కట్టినా ఎక్కడికక్కడ కూటమికి అనుకూలంగా, వైసీపీకి వ్యతిరేకంగా పెద్దఎత్తున అనుకూలంగా రికార్డులు బద్దలు కొట్టేలా ఓట్లు పోల్ అయ్యాయి. జిల్లాలో వైసీపీ కోలుకోలేనంతగా దెబ్బతింది. సీనియర్లు, జూనియర్లు అనే భేదం లేకుండా ఏకపక్షంగానే ఓటింగ్ సాగినట్టు తేలిపోయింది.

-ఏలూరు,ఆంధ్రజ్యోతి ప్రతినిధి

- నయానో..భయానో గెలిచేలా కొందరి పై ఒత్తిడి
- సామాజిక వర్గాల వారీగా చీలిక తెచ్చి లబ్ధి పొందేందుకు యత్నం
- అన్ని నియోజకవర్గాల్లోనూ రచ్చకే సిద్ధం
- అయినా కూటమి పక్షానే జనసునామి
- జిల్లాలో వైసీపీ అడ్రస్ పూర్తిగా గల్లంతు
- భవిష్యత్‌పైనే ఇప్పుడు వైసీపీలో భయం భయం

ఎక్కడికక్కడ మడత పెట్టేశారు..

గడిచిన ఐదేళ్లుగా అధికార వైసీపీ చేష్టలకు, విధానాలకు విసుగెత్తిన జనం ఓటు రూపంలో విరుచుకుపడ్డారు. ఓట్ల లెక్కింపు తర్వాత ఓటర్లలో ఉన్న ఆగ్రహం ఏ రూపంలో విరుచుకుపడిందో తేటతెల్లం అయింది. ప్రత్యేకించి కొత్త ముఖాలు రంగంలో నిలబడినా, ఆర్థికంగా వెసులుబాటు, వ్యక్తిగత ఇమేజ్ లేకపోయినా ప్రజలు ఇవేమీ పట్టించుకోలేదు. ఏలూరు అసెంబ్లీ స్థానంలో తొలిసారిగా ఎన్నికల బరిలో నిలిచిన టీడీపీ అభ్యర్థి బడేటి చంటి విజయం అనూహ్యం. ఆయనకు లభించిన 61 వేల పై చిలుకు ఓట్ల మెజార్టీ అంతకంటే అద్భుతం. వాస్తవానికి నగర ఓటర్లే మూడు వంతులు నియోజకవర్గం మొత్తంలో ఉంటారు. పట్టణ ఓటర్ల నాడి కనుక్కోవడం అంత సులభం ఏమి కాదు. కాని గత మూడేళ్లుగా అది కరోనా తర్వాత రాజకీయ పక్షాల అసలు స్వరూపం ఆరంభమైంది. కరోనా సమయంలో ఏలూరు ఎమ్మెల్యేగా ఉన్న ఆళ్ళ నాని వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా కూడా వ్యవహరించారు. ఆయన దయవల్లే వేలాదిమంది కరోనా బాధితులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఆయన అనుకూల వర్గాలన్నీ చానాళ్ళ పాటు విస్తృత ప్రచారం చేశాయి. నగరంలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా నాని వ్యవహరించారని, రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా ఒక్క ఏలూరు నియోజకవర్గంలో 34 వేలకు పైగా ఇళ్ళ పట్టాలు ఇచ్చిన ఘనత ఆయనదే అన్నారు. ఇదంతా ఒక ఎత్తు అయితే గడిచిన రెండేళ్ళుగా ప్రభుత్వం అనుకూల వర్గాలు అన్ని చేసిన రచ్చ జనానికి చికాకు పుట్టించాయి. నాని అనుకూల బృందం ఏలూరు నగరంలోని ప్లాష్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న శ్మశానంలో కూడా అరాచకం సృష్టించడం అప్పుడు కొందరు సమర్థించినా ఓటింగ్ వచ్చేసరికి జనం యావగింపు బయటపడింది. దీంతో ఏలూరు నగర ఓటర్లు అత్యధికులు సైతం కూటమి అభ్యర్థి చంటి వైపు మొగ్గు చూపడం, అలాగే నానికి అత్యంత అనుకూలురుగా ఉన్న ఎంఆర్డీ బలరామ్‌తో పాటు మరికొంత మంది కూటమిలో చేరడం ఏలూరు లోక్‌సభ స్థానం పరిధిలో ఎవరికి లభించని అత్యధిక మెజార్టీ బడేటి సొంతమైంది.

నూజివీడు నియోజకవర్గంలో అభ్యర్థుల మార్పు తెలుగుదేశంకు ఒక పెద్దసవాల్ అయింది. అందున బీసీ అభ్యర్థిని మార్చి మరో బీసీ అభ్యర్థిని రంగంలోకి దింపడం, ఇక్కడ ఓట్ల చీలిక అనివార్యం కనిపించింది. కొన్ని మండలాల్లో అంతరతంగా నేతలు సైలెంట్ అయ్యారని, వారంతా తమకే అనుకూలంగా మారారని వైసీపీ ఇంకోవైపు రచ్చ చేసింది. దీనికి తగ్గట్లుగానే వైసీపీ ఎన్నికల యంత్రాంగం కొందర్ని డబ్బుతో ఆకట్టుకున్నారు, మరికొందర్ని ప్రలోభాలకు గురి చేశారు. ఇంత చేసినా అక్కడ కొలుసు విజయాన్ని ఆపలేక పోయారు.

పోలవరం నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజును గట్టెక్కించడానికి అందరూ శతవిధాలా ప్రయత్నించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తన భార్య, పోలవరం వైసీపీ అభ్యర్థి రాజ్యలక్ష్మికే ఓటు వేయాలని సిట్టింగ్ ఎమ్మెల్యే బాలరాజు చేయని ప్రయత్నం లేదు. అయినా నిర్వాసిత కుటుంబాలు, సాధారణ మధ్యతరగతి కుటుంబాలు సైతం వైసీపీ గడిచిన ఐదేళ్లలో తమకు చేసిన నమ్మకద్రోహానికి బదులు తీర్చుకోవాలని భావించి జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు గెలుపొందేలా చేశారు. ఈ నియోజకవర్గంలో అతివిశ్వాసం ఓటర్లను ఏ మాత్రం ఆకట్టుకోలేదు సరికదా రివర్స్ అయింది. దీనికి తోడు ఉమ్మడి కూటమి లోక్‌సభ అభ్యర్థి మహేష్ యాదవ్ అభ్యర్థితత్వం కూడా కారణంగా భావిస్తున్నారు.

దెందులూరు నియోజకవర్గంలో ఫైర్‌బ్రాండ్ చింతమనేని ప్రభాకర్‌ను టార్గెట్‌గా చేసుకుని ఆరునెలల ముందే ఆయనకు

ఎన్నికల్లో ఫలించని వైసీపీ ఎత్తుగడలు

అనేక ఆటంకాలు సృష్టించారు. ఇంకోవైపు చింతమనేని, సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మధ్య వ్యక్తిగత వైఖరిని బేరీజు వేస్తూ ఇంకొందరు సోషల్ మీడియా వేదికగా రచ్చరచ్చ చేశారు. ప్రతి అంశంలోనూ చింతమనేనిదే తప్పు అన్నట్లుగా ప్రచారం చేస్తూ వచ్చారు. కూటమి పక్షాన సీట్ల సర్దుబాటులో భాగంగా దెందులూరు నియోజకవర్గాన్ని సైతం బీజేపీకి కేటాయిస్తే ఎలా ఉంటుందో అనే అంశం చర్చకు వచ్చినప్పుడు చింతమనేని గెలవడని తేలిపోయిన కారణంగానే టిక్కెట్ మరొకరికి ఇవ్వడానికి టీడీపీ సిద్ధపడుతున్నట్టు వైసీపీ విస్తృత ప్రచారం చేసి లబ్ధి పొందాలని భావించినా జనం ఇవేమి పట్టించుకోకుండా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలుపొందించారు. ఈ నియోజకవర్గంలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రాబోయే ఐదేళ్లు ఎలా ఉంటుందో అన్నట్లు మళ్ళీ అప్పుడే ఇంకొందరు ప్రచారం ఆరంభించారు.

చిచ్చుపెట్టాలని... చిత్తు అయ్యారు

ఉంగుటూరు నియోజకవర్గంలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తే అనూహ్య పరిణామాలు వెలుగు చూస్తున్నాయి. ఈ నియోజకవర్గాన్ని పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించారు. జనసేనకు కేటాయించడంతో టిక్కెట్ కోల్పోయిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు అనుకూల వర్గంలో కాస్తో కూస్తో విభేదం తలెత్తేలా చూస్తే అది తమకే లాభిస్తుందని వైసీపీ ఆసాంతం లెక్కకట్టింది. కాని జనసేన అభ్యర్థి ధర్మరాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని ఏకపక్షంగా పోలింగ్ ముగిసేంత వరకు పరస్పర సహకారంతో ముందుకు సాగడంతో వైసీపీ వేసిన ఎత్తులు అన్ని చిత్తు అయ్యాయి. కూటమి అభ్యర్థి ధర్మరాజుకు భారీ మెజార్టీ దక్కింది

చింతలపూడి నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ భారీ మెజార్టీతో గెలుపొందారు. ఇక్కడ ముందుగా ప్రచారంలోకి దిగిన వైసీపీ అన్నివర్గాలను ఆకట్టుకునేందుకు చేయని ప్రయత్నాలు లేవు. మాదిగ, మాల సామాజికవర్గాల మధ్య భేదం చూపించి, ఆ మేరకు లబ్ధి పొందాలని వైసీపీ ఎత్తుగడ వేసింది. దీనికితోడు రోషన్ కుమార్‌పై వ్యక్తిగత నిందారోపణలు చేస్తూ కొన్నాళ్ల పాటు ఆయన దూకుడుకు కళ్ళెం వేసేందుకు ప్రయత్నించారు. సీబీఐ విచారణ చేయాలని, తాము ఫిర్యాదులకు దిగుతున్నట్టు రచ్చ చేశారు. చింతలపూడి, జంగారెడ్డిగూడెంతో సహా మేజర్ గ్రామ పంచాయతీలు లింగపాలెం, ధర్మాజీగూడెం, కామవరపుకోట వంటి ప్రాంతాల్లోనూ ఏదోరూపంలో కొంత గందరగోళం సృష్టించడమే లక్ష్యంగా ఎంచుకున్నారు. అయితే తెలుగుదేశం వర్గాలు ఎక్కడా వెనక్కి తగ్గలేదు. చివరకు పెద్దఎత్తున నగదు పంపిణీ చేసి ఓటర్లను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు వైసీపీ ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. కైకలూరు నియోజకవర్గంలో ఆదినుంచి రచ్చరచ్చగా ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఆయన అనుకూల వర్గం ఎక్కడా తగ్గకుండా పనిచేసినా, ఎత్తుగడలు వేసినా బీజేపీ అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌ను అడ్డుకోలేకపోయారు. కామినేని స్థానికంగా ఉండరని ఓటర్లకు నూరిపోసినా వారు మాత్రం ఏకపక్షంగా తీర్పు ఇచ్చారు.

వైసీపీ శిబిరంలో నిరాశ, నిస్పృహ

ఏలూరు జిల్లాలో ఒక్కస్థానాన్ని కూడా దక్కించుకోలేని వైసీపీ పూర్తిగా డీలా పడిపోయింది. ఆ పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులంతా కూటమి గాలికి కొట్టుకుపోయారు. ఆఖరికి గడిచిన ఐదేళ్లుగా మాదే రాజ్యం అంటూ విర్రవీగిన ద్వితీయశ్రేణి నేతలు కూడా ఫలితం వెలువడినా 24 గంటల తర్వాత కూడా ఎక్కడా కనిపించడం లేదు. కొద్దిస్వల్ప మెజార్టీతోనైనా విజయం తమదేనని వందలమంది బెట్టింగ్‌లు కాశారు. అనుకూలత, వ్యతిరేకత మధ్య బేరీజు వేసుకోవడంలో వైసీపీ ధీమాగా వెళ్ళింది. ఏలూరు అభ్యర్థి ఆళ్ళ నాని ఏకంగా కౌంటింగ్ కేంద్రానికి కూడా వెళ్ళలేదు. ఆయన పద్ధతినే మిగతావారు పాటించేందుకు ప్రయత్నించినా పార్టీ అంగీకరించలేదు. నేరుగా హాజరుకావాల్సిందేనని తేల్చి చెప్పింది. దీని దరిమిలా ఫలితాలు సునామిలా ఉండడంతో వైసీపీ పూర్తిగా షాక్‌కు గురైంది. ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ ఆర్థికంగా ఎమ్మెల్యే అభ్యర్థులకు సాయం అందించేందుకు మాత్రమే సరిపోయారు. మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ ఈసారి తన పోటీలో ఉండ బోనని ముందుగా ప్రకటించడం నిజంగా ఆయన అదృష్టమని వైసీపీ సీనియర్ నేతలు చెబుతున్నారు. ఇప్పటిదాకా మునిసిపాలిటీలు, కార్పొరేషన్, ఎంపీపీ స్థానాల్లో ఉన్న వైసీపీ అనుకూలురుకు భయం పట్టుకుంది. పార్టీ ఆసాంతం కొట్టుకుపోవడంతో మాజీ ఎమ్మెల్యేలు ఆ మేరకు నిలువగలుగుతారా? లేదా? అనేది అందరి నోటా ప్రశ్న. చింతలపూడిలో సిట్టింగ్ ఎమ్మెల్యేని కాదని, కొత్త ముఖానికి ఓటు వేయడం తీరా ఆయన కూడా ఓటమి చెందడంతో చింతలపూడి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పార్టీ కన్వీనర్‌గా విజయరాజు బాధ్యతలు మోయక తప్పదని చెబుతున్నారు. నూజివీడులో ప్రతాప్ అప్పారావు ఓటమి చెందడంతో ఆయన కుమారుడే నియోజకవర్గంలో కీలకంగా మారనున్నారు. కైకలూరులోనూ ఈ తరహా ప్రచారమే సాగుతోంది. దెందులూరులో ఓటమి దరిమిలా వచ్చే ఐదేళ్ల పాటు లండన్ నుంచి వచ్చి ఆ మేరకు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారా? లేదా? దూరమవుతారా? అనే దానిపై అబ్బయ్యచౌదరి అనుకూలురు ఇప్పుడు సస్పెన్స్‌లో పడ్డారు.

ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు పూర్తి
- సహకరించిన అందరికీ ధన్యవాదాలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్

ఏలూరు సిటీ, జూన్ 5 : జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ ధన్యవాదాలు తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఆర్వోలు, ఇతర అధికారులు, సిబ్బంది ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తూ వారి విధులు సక్రమంగా నిర్వహించారన్నారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ఎన్నికల పరిశీలకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన ఎస్పీ డి.మేరీప్రశాంతి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పక్షాల ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ నుంచి ఎన్నికలు ముగిసే వరకు ప్రతి దశలోను ఆయా అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించారని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని విధాలా సహకరించిన జిల్లా ప్రజలకు, రెవెన్యూ శాఖాధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు , ఏఆర్వోలు, సూపర్ వైజర్లు , మైక్రో పరిశీలకులు, అసిస్టెంట్లు, ఈఆర్వోలు, అన్ని రకాల నిఘా స్క్వాడ్లు, సెక్టార్ అధికారులు , జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు , తహసీల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు..
- జిల్లా ప్రజలకు ఎస్పీ కృతజ్ఞతలు



ఏలూరు క్రైం, జూన్ 5 : జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని, తమ వంతు బాధ్యతగా పోలీస్‌శాఖకు సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి అభినందించారు. ఏలూరు సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈనెల 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా జరిగిందని జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అందరూ సహకరించారని జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓపెన్ సప్లిమెంటరీ పరీక్షలకు 69 మంది గైర్హాజరు

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 5 : ఏపీ ఓపెన్ స్కూల్స్ దూరవిద్య సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా బుధవారం జరిగిన పదో తరగతి ఇంగ్లీషు పరీక్షకు జిల్లాలో 164 మంది విద్యార్థులకు 119 మంది, ఇంటర్మీడియట్ పరీక్షకు 201 మందికి 177 మంది హాజరయ్యారు కాగా మొత్తం 69 మంది గైర్హాజరైనట్టు డీఈవో అబ్రహం తెలిపారు. ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు.

నేడు, రేపు ఇంటర్ సప్లిమెంటరీ క్వాలిఫైయింగ్ పరీక్షలు

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా తప్పనిసరిగా క్వాలిఫై కావాల్సిన పరీక్షలైన నైతికత, మానవ విలువలు పరీక్ష ఈనెల 6న, పర్యావరణ విద్య పరీక్ష 7న విద్యార్థులు చదువుతున్న కళాశాలలోనే ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు నిర్వహిస్తామని డీవీఈవో ప్రభాకరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఏలూరు జిల్లాలో ఈ పరీక్షలను 60 కేంద్రాల్లో మొత్తం 345 మంది విద్యార్థులకు నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన రెగ్యులర్ పరీక్షలకు హాజరుకాని విద్యార్థులతో పాటు, 2014 నుంచి ఈ ఏడాదివరకు నైతికత, మానవ విలువలు పరీక్షలో అర్హత సాధించని వారు, 2006 నుంచి ఈ ఏడాది వరకు పర్యావరణవిద్య పరీక్షలో అర్హత సాధించని విద్యార్థులు అప్పటి పరీక్షలకు జారీ చేసిన హాల్‌టిక్కెట్ నెంబరుతో ఇప్పుడు పరీక్షలు రాసేందుకు వెసులుబాటు కల్పించినట్టు తెలిపారు.

నేటినుంచి 'పది' స్పాట్ వాల్యూయేషన్

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకన బుధవారం నుంచి 9వతేదీ వరకు నాలుగు రోజుల పాటు ఏలూరు సెయింట్ గ్జేవియర్ హైస్కూలులో ఉదయం 9నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగుతుందని డీఈవో అబ్రహం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాకు మొత్తం 5,795 స్క్రిప్టులు మూల్యాంకన నిమిత్తం వచ్చాయన్నారు. స్పాట్ విధుల నిమిత్తం 292 మంది ఏఈలు, సీఈలు, 55 మంది స్పెషల్ అసిస్టెంట్లను నియమించామన్నారు.

ఈదురు గాలులు.. భారీ వర్షం

- రహదారులపై కూలిన చెట్లు
- విరిగిపడిన కరెంట్ స్తంభాలు



పోలవరంలో రోడ్డుపై విరిగిపడిన చెట్ల కొమ్మలు

ఏలూరు సిటీ/ పోలవరం/ బుట్టాయగూడెం/ పెదపాడు/ చింతలపూడి/కొయ్యలగూడెం, జూన్ 5 : జిల్లాలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించడంతో బుధవారం ఒక్కసారిగా వాతావరణం మారింది. జిల్లాలో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. పలుచోట్ల రోడ్లపై చెట్లు విరిగి పడి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మండల కేంద్రమైన పోలవరం నుంచి తహసీల్దారు కార్యాలయానికి వెళ్లే రోడ్డు మార్గంలో 16 చోట్ల విద్యుత్ స్తంభాలు నేలకూలి విద్యుత్ తీగలు తెగిపోయాయి. దీంతో పోలవరం మండలం అంతా అంధకారంలో చిక్కుకుంది. విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యగా విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సమయం పడుతుందని అధికారులు తెలిపారు. తహసీల్దారు కార్యాలయానికి వెళ్ళే రోడ్డు మార్గంలో, కన్నాపురం అడ్డరోడ్డు నుంచి కన్నాపురం వెళ్ళే రోడ్డు మార్గంలో, జెస్తా వీధిలో, బీసీ కాలనీ ప్రభుత్వ బాలుర పాఠశాల సమీపంలో రోడ్లపై చెట్లు కూలి వాహనాల రాకపోకలు అంతరాయం కలిగింది. నూతనగూడెంలో ఒక ఇంటిపై చెట్టు కూలింది ఎలాంటి ప్రమాదం



అంకాలగూడెం వద్ద పడిపోయిన మర్రిచెట్టు

జరగలేదు. జంగారెడ్డిగూడెంలో సాయంత్రం వరకు ఎండలు మండిపోగా సాయంత్రం ఒక్క సారిగా వాతావరణం మారి వర్షం కురిసింది. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలో పామాయిల్ చెట్టుపై పిడుగు పడింది. అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. బుట్టాయగూడెం ఏజెన్సీ ప్రాంతంలోను ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఆకాల వర్షం, గాలులు కారణంగా విద్యుత్ నిలిచి



పోలవరంలో ఇంటిపై కూలిన విద్యుత్ స్తంభం



ఏలూరు నగరంలో బుధవారం రాత్రి వర్షం దృశ్యాలు

పోవడంతో జనాలు ఇబ్బందులు పడ్డారు. అంధకారంలోనే గిరిజన గ్రామాలు మగ్గుతున్నాయి. పెదపాడు మండలంలో భారీవర్షం కురిసింది. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. చింతలపూడి పరిసర గ్రామాల్లో బుధవారం సాయంత్రం గంటసేపు పైగా భారీ వర్షం పడింది. చింతలపూడి, లింగపాలెం, టినరసాపురం, జీలుగుమిల్లి, ద్వారకాతిరుమల, భీమడోలు మండలాల్లోను ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిశాయి. కొయ్యలగూడెంలో రోడ్లన్నీ జల మయం అయ్యాయి. కన్నాపురం వెళ్ళే రహదారిలో అంకాల గూడెం వద్ద భారీ మర్రివృక్షం పడి పోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఏలూరులోను భారీవర్షం పడింది. ఉదయం విపరీతమైన ఎండకు తాళ లేకపోయిన జనం వర్షంతో వాతావరణం చల్లబడడంతో ఊపిరి పీల్చుకున్నారు.రుతుపవనాల రాకతో రైతులు సార్వా పనులకు సన్నద్ధమవుతున్నారు.



మొక్కలకు నీరుపోస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, జూన్ 5: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ ఆవరణలో బుధవారం కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, కాలుష్యాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణలో దోహదపడే మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జిల్లావ్యాప్తంగా ఎన్ఆర్ఈజీఎస్ కింద 4,500 ఎకరాల్లో పండ్ల మొక్కలు పెంచాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా 3వేల ఎకరాలను గుర్తించి అంచనాలను తయారు చేశారన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా పంచాయతీ, ప్రభుత్వ భూముల్లో మొక్కలు పెంపకానికి 45 ఎకరాలు గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, కలెక్టరేట్ ఏవో కాశీవిశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య
7

ఉద్యోగులకిచ్చిన హామీలను
కొత్త ప్రభుత్వం నెరవేర్చాలి

▸ ఎన్జీవోల సంఘ ఉమ్మడి జిల్లా నేతలు

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 5 : రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించి త్వరలోనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేపట్టనున్న చంద్రబాబునాయుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏపీ ఎన్జీవోల సంఘం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా చైర్మన్ సీహెచ్.శ్రీనివాస్, కార్యదర్శి ఎన్.రామారావు బుధవారం ఓ ప్రకటనలో అభ్యర్థించారు. ఉద్యోగులకు సకాలంలో రావాల్సిన ప్రయోజనాల పట్ల నూతన ప్రభుత్వం శ్రద్ధ వహించాలన్నారు. సీపీఎస్ విధానం విషయంలో కచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని, ఉద్యమాల్లో పాల్గొన్న సమయంలో గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు జీతాలను పెంచి ప్రతీనెల ఒకటోతేదీనే చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు సకాలంలో అందేలా పనిచేయాలని సూచించారు. ప్రతీ ఉద్యోగి కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో తమవంతు తోడ్పాటునిచ్చి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషిచేస్తారని హామీ ఇస్తున్నామన్నారు. ఉద్యోగులకు ఇప్పటికే పెండింగ్‌లోవున్న బిల్లులను రాగల మూడునెలల్లో క్లియర్‌చేసి ఉద్యోగుల మనస్సుని చూరగొనేలా కొత్త ప్రభుత్వం పనిచేయాలని కోరారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు, జిల్లాలో కొత్తగా ఎన్నికైన ఎంపీలు, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

8న డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 5 : డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని ఈనెల 8న విజయవాడలోని ఎన్జీవో హోంలో నిర్వహిస్తున్నట్టు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.నరహరి, జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యారంగానికి సంబంధించిన సమస్యలు, రాష్ట్రశాఖ ఎన్నికలు, జీవో 117 ఉత్తర్వుల రద్దు, కొత్త ప్రభుత్వానికి నివేదించాల్సిన విద్యారంగ సమస్యలు తదితర అంశాలపై చర్చిస్తామని వివరించారు. జిల్లానుంచి సంఘ రాష్ట్ర కౌన్సిలర్లు, నాయకులు హాజరుకావాలని సూచించారు.

త్వరలో మాధవాయిపాలెం రేవు పాట



గోదావరిలో పంటు

నరసాపురం టౌన్, జూన్ 5: మాధవాయిపాలెం- సఖినేటిపల్లి రేవు పాటను త్వరలో నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ కారణంగా 2024-25 ఆర్థిక సంవత్సరం పాటను నిర్వహించలేదు. ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు పాత పాటదారుడికే రేవు నిర్వహణ బాధ్యతను అప్పగించారు. రోజుకు రూ.లక్ష చెల్లించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం మేరకు తిరిగి పాట నిర్వహించే వరకు అతడే బాధ్య తలను చేపట్టాల్సి ఉంది. ఇంకా పాటదారుడు పెండింగ్ సొమ్ము చెల్లించాల్సి ఉన్నట్టు సమాచారం. కోడ్ ముగియగానే పాట నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు చేస్తున్నట్టు ఎంపీడీవో రమణారావు తెలిపారు. సంబంధిత ప్రతిపాదనలను జిల్లా సీఈవోకు పంపారు, ప్రారంభ ధరను రూ.2.79 కోట్లుగా నిర్ణయించారు. ఆమోదం రాగానే టెండర్ నోటీస్‌జారీ చేస్తామని ఎంపీడీవో తెలిపారు.

నేత్రపర్వం.. ఏకాదశ రుద్రాభిషేకం



రుద్రాభిషేకం తిలకిస్తున్న భక్తులు

ద్వారకాతిరుమల, జూన్ 5: క్షేత్రపాలకుడైన శివదేవుని ఆలయంలో బుధవారం ఉదయం జరిగిన మహన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేకం భక్తులను అలరించింది. లోకకల్యాణార్థం మాస శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకుని జరిగిన సేవ భక్తులకు కనువిందు చేసింది. ముందుగా ఆలయ పరిసరాలను పుష్పమాలికలు, మామిడితోరణాలతో సుందరీకరిం చారు. ఆ తరువాత ఆలయ గర్భాలయంలో కొలువైన శివయ్యకు అర్చకులు పండితులు వేదమంత్రోచ్ఛరణల నడుమ రుద్రా భిషేకాన్ని జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు.


యజ్ఞయాగాదులు లోకశాంతి కోసమే..



సుబ్రహ్మణ్యశర్మను సత్కరించిన దృశ్యం

భీమవరంటౌన్, జూన్ 5 : లోకశాంతి కోసం అతిరాత్ర మహా యాగాన్ని నిర్వహించి అందరికీ భగవంతుని ఆశీస్సులు అందించిన యజ్ఞకర్త జంధ్యాల శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ అని.. ఆధ్యాత్మిక చైతన్యానికి స్ఫూర్తి అని డీఎన్నార్ కళాశాల సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణరాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో కళాశాల యాజమాన్య కార్యాలయంలో బుధవారం శర్మను సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరాజు మాట్లాడుతూ పదకొండు రోజులపాటు నిర్వహించిన అతిరాత్ర మహా యాగంతో ఈ ప్రాంతం సస్యసమలం అయిందన్నారు. మా కళాశాల ఈ యాగానికి పూర్తి సహకారం అందించిందన్నారు. యజ్ఞకర్త శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ యజ్ఞం చేసిన ప్రాంతం ఎప్పుడూ అభివృద్ధిని కోరుకుంటుందన్నారు. అనంతరం శర్మను సత్కరించారు. చెరుకువాడ రంగసాయి, కొత్తపల్లి శివరామరాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంజన్ కుమార్, నరహరి శెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



భీమవరంలో మొక్కలు నాటుతున్న అటవీశాఖ అధికారి అబ్దుల్ భారీ, తదితరులు

భీమవరంటౌన్, జూన్ 5 : స్థానిక భారతీయ విద్యా భవన్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో ఏపీ అటవీ శాఖ అధికారి అబ్దుల్ బారీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. భారతీయ విద్యా భవన్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు సౌభాగ్యనగర్, వుంత, కలెక్టర్ ఆఫీస్‌కు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో పర్యావరణం కలుషితం కావడంతో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జూన్ ఐదో తేదీన పర్యావరణం కాపాడడానికి అవగాహన సదస్సులు నిర్వహించి మొక్కలు నాటుతున్నామన్నారు. భారతీయ విద్యాభవన్ విద్యా సంస్థ యాజమాన్యం వంద మొక్కలు ఇవ్వడమే కాకుండా వారి ఉపాధ్యా యులు, విద్యార్థులు మొక్కలు నాటడం ఆనందంగా ఉందన్నారు, భవన్స్ స్కూల్ సంచాలకులు డాక్టర్ బీవీ శేషగిరిరావు, ప్రిన్సిపాల్ ఎల్‌వీ రమా దేవితోపాటు హెడ్ మిస్టర్ సీకే షీలా, సంగీత విద్వాంసులు పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో.. వీరవాసరం జడ్పీటీసీపై కేసు

భీమవరం క్రైం, జూన్ 5 : తాను రోడ్డుపై నిలబడి ఉండగా కొందరు అన్యాయంగా దాడి చేసి గాయపర్చారంటూ వీరవాసరానికి చెందిన ఎల్.సాల్మన్‌రాజు వీరవాసరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. భీమవరం రూరల్ సీఐ సత్య కిషోర్ తెలిపిన వివరాలివి.. ఈనెల 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి ఏవిధమైన అనుమతి తీసుకోకుండా వీరవాసరం జడ్పీటీసీ గుండా జయప్రకాష్‌నాయుడు ఆధ్వర్యంలో సుమారు 40 మంది పెదపేట రోడ్డులో తన ఇంటి ముందు పెదపేట రోడ్డులో ర్యాలీగా వెళ తున్నాడు. ఇంటి ముందు నిలబడి తనను కాళ్లు, చేతులతో కొట్టినట్టు అతడు ఫిర్యాదు చేయడంతో జయప్రకాష్‌నాయుడు, హేమంత్, సూర్య, సుబ్బు మరికొందరిపై ఎస్సీ, ఎస్టీతో పాటు మరికొన్ని సెక్షన్లు కింద కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. దీనిపై సోషల్ మీడియాలో పలు గ్రూపులలో రకరకాలుగా వదంతులు వ్యాప్తి చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి..

‘ఎవరు గెలిచినా మీదే గెలుపు’ లక్కీ డ్రా విజేతలు

తణుకు, జూన్ 5 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాస్థాయి ఫలితాలపై ‘ఎవరు గెలిచినా మీదే గెలుపు’ లక్కీ డ్రా కూపన్ పోటీకి అనూహ్య స్పందన లభించింది. పాఠకులు ఆయా పార్టీలు గెలుపొందే స్థానాలను ముందస్తుగా అంచనా వేసి కూపన్లను పూరించి భారీసంఖ్యలో పంపించారు. వారిలో విజేతలను బుధవారం తాడేపల్లిగూడెం యూనిట్ కార్యాలయంలో బ్రాంచి మేనేజర్ హరిబాబు ఆధ్వర్యంలో డ్రా తీశారు. మొదటి బహుమతి విజేతకు రూ.10,000, మరో మూడు ద్వితీయ బహుమతులుగా రూ.5,000 చొప్పున గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలు వీరే..

1. గుడియాకుల శ్రీనివాసరావు తడికలపూడి మొదటి బహుమతి రూ.10,000
2. మద్దిపాటి సుబ్బారావు, చోడవరం, ద్వితీయ బహుమతి రూ.5,000
3. సీహెచ్ అలివేణి ఏలూరు, ద్వితీయ బహుమతి రూ.5,000
4. చిటికెల అప్పారావు జంగారెడ్డిగూడెం ద్వితీయ బహుమతి రూ.5,000





తాడేపల్లిగూడెం ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో మొదటి బహుమతి లక్కీ డ్రా తీసిన బీఎం హరిబాబు
మూడు ద్వితీయ బహుమతులకు డ్రా తీసిన డెస్క్ ఇన్‌చార్జి బి.శ్రీనివాసరెడ్డి, సర్క్యులేషన్ ఏసీఎం కృష్ణ, అకౌంట్స్ సతీష్







టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌ను మంగళగిరి పార్టీ కార్యాలయంలో కలసిన ఎమ్మెల్యే నిమ్మల, తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే రామరాజు, మాజీ మంత్రి పితాని, కొలుసు పార్థసారథి, మాజీ మంత్రి పీతల సుజాత

కూటమి జోష్..

టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల సందడి





ముదినేపల్లిలో సంబరాలు.. యలమంచిలిలో విజయోత్సవ బైక్ ర్యాలీలో టీడీపీ, జనసేన శ్రేణులు



లోకేశ్‌ను కలిసేందుకు వెళుతున్న టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని, తదితరులు





కోరుకొల్లులో కూటమి నాయకుల సంబరాలు.. ఆకివీడు వీరభద్రస్వామి సన్నిధిలో టీడీపీ నాయకులు



లోకేశ్‌ను కలిసిన శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్

క్రైం కార్నర్

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య



ప్రవీణ్(ఫైల్)

పెదవేగి, జూన్ 5 : ఎన్నికలు ఓ యువకుడి ఆత్మహత్యకు దారితీసిన ఘటన పెదవేగి మండలంలో జరిగింది. గార్లమడుగు పంచాయతీ సూర్యారావుపేటకు చెందిన యలమంచిలి సూర్యప్రకాశరావు కుమారుడు ప్రవీణ్ (28) బుధవారం ఉదయం ఇంటి సమీపంలోని తోటలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి పెదవేగి పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్‌ఐ రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాలివి.. ప్రవీణ్ అప్పుల పాలవ్వగా బుధవారం ఉదయం అప్పు ఇచ్చిన వ్యక్తులు ఇంటికి వచ్చి.. సొమ్ముకోసం డిమాండ్ చేసి వెళ్లారు. కొంతసేపటికి ప్రవీణ్ ఇంటి సమీపంలో ఉన్న తోటలోకి వెళ్లి ఎంతసేపటికీ రాకపోవడంతో తండ్రి తోటలోకి వెళ్లి చూడగా చెట్టుకు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. చుట్టుపక్కలవారి సాయంతో చెట్టునుంచి దించగా అప్పటికే మృతిచెందాడు. దీనిపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు. ఈ విషయాన్ని టీడీపీ నేతలపైకి నెట్టడానికి వైసీపీ ప్రయత్నిస్తోంది. టీడీపీ నాయకుల వేధింపుల కారణంగానే పార్టీ కార్యకర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడని తాజా మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మీడియా ముఖంగా చెప్పడం గమనార్హం. ప్రవీణ్ రూ.15లక్షలకుపైగా సొమ్మును సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపుపై పందెం కాశాడని, వైసీపీ ఓడిపోవడంతో ఆ సొమ్ము మొత్తం పోయింది. దీంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని గ్రామస్థులు చెబుతున్నారు.

భర్త, అత్తలపై వేధింపుల కేసు

ఉండి, జూన్ 5: భర్త, అత్త తరచూ కట్నం కోసం తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారంటూ వీరవల్లి దుర్గాభారతి పోలీసులకు బుధవారం రాత్రి ఉండి ఎస్‌ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాలివి.. ఉండి మండలం వెలివర్రుకు చెందిన వీరవల్లి దుర్గాభారతి తన భర్త గొల్ల, అత్త ఈనెల 4వ తేదీ రాత్రి తనను కొట్టి గాయపరిచారని తాను భీమవరంలో ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. తరచూ తనను భర్తతో పాటు అత్త శారీరకంగా, మానసింగా గాయపరచి వేధిస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కొట్లాటలో ముగ్గురిపై..

పాలకోడేరు, జూన్ 5: పాతగొడవలు పురస్కరించుకుని కొట్లాట జరిగిన విషయంపై కుముదవల్లి గ్రామానికి చెందిన గోడి థామస్‌సుధాకర్ ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేశామని పాలకోడేరు ఎస్‌ఐ నాళం శ్రీనివాసరావు తెలిపారు. వివరాలివి.. గ్రామానికి చెందిన గోడి థామస్ సుధాకర్ మంగళవారం కౌంటింగ్ అనంతరం ఇంటికి వెళ్తన్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన లాజరు, పోతురాజు అశోక్, ఈది సోని అనే ముగ్గురు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. భీమవరం ఆసుపత్రిలో చేరగా ఆసుపత్రి నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

బాలికను వేధిస్తున్న యువకుడిపై పోక్సో కేసు

కొయ్యలగూడెం, జూన్ 5: బాలికను వేధిస్తున్న ఓ యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశామని ఎస్‌ఐ విష్ణువర్ధన్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలివి.. కొయ్యలగూడెం మండలంలో ఓ గ్రామానికి చెందిన బాలికను దిప్పకాయలపాడుకు చెందిన ప్రవీణ్ అనే యువకుడు ప్రేమించమని వెంటపడి వేధిస్తున్నాడు. బాలికను ప్రేమించకపోతే చంపుతానని బెదిరించడంపై ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

మధ్యవర్తి ఆచూకీ లేక పందెంరాయుళ్ల గగ్గోలు

▸ కోట్లాది రూపాయలకు సమాధానం లేదంటూ ఆందోళన

భీమవరం క్రైం, జూన్ 5 : సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటములపై పందేలు కాసిన వారిలో విజేతలకు చేదు అనుభవం ఎదురైంది. పందెం కాసిన సొమ్ము ఇప్పటివరకు అందజేయలేదు. మధ్యవర్తి ఆచూకీ కూడా లేకపోవడంతో పందెం కాసిన వారంతా అతడి కోసం వెతుకుతున్న ఘటన భీమవరంలో నెలకొంది. పట్టణానికి చెందిన ఓ వ్యక్తి మధ్యవర్తిగా ఉన్నారు. అతడి దగ్గరకు తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు తదితర జిల్లాల నుంచి పందేలు కాసేందుకు వచ్చారు. కోట్లాది రూపాయలు పందేలు జరిగినట్టు తెలిసింది. మధ్యవర్తిత్వం వహించినందుకు ఐదు శాతం చెల్లిస్తారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన తరువాత పందెం గెలుపొందిన వాళ్ళు ఆ మధ్యవర్తి దగ్గరకు వెళ్ళేసరికి సమాచారం లేకుండా పోయిందని వాపోతున్నారు. భీమవరం రెండో పట్టణ పరిధిలో నివాసం ఉంటారని తెలిసి అక్కడకు వెళ్తే బుధవారం ఉదయం వరకు ఉన్నారని, తరువాత నుంచి కనిపించడం లేదంటున్నారు. పందెం కాసినవాళ్ళ సొమ్ములు చెల్లించకపోవడంతో భయపడి ఎక్కడికైనా వెళ్ళిపోయారా..? నగదు తీసుకుని వెళ్ళిపోయారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పందెం సొమ్మును కొందరు తీసుకురాలేదని, మరోవైపున గెలిచిన వాళ్ళ నుంచి ఒత్తిడి కూడా కారణంగా కొందరు భావిస్తున్నారు.

బస్సును ఢీకొట్టిన బైక్.. ఒకరి మృతి



ఉప్పుటేరు వద్ద ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ నాగబాబు

ఆకివీడు, జూన్ 5: ఆర్టీసీ బస్సును ఢీకొని ఒకరు మరణించగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం ఆకివీడు ఉప్పుటేరు సమీపంలోని కాటన్ పార్కు దగ్గర జరిగింది. వివరాలివి.. భీమవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఏలూరు నుంచి భీమవరం వెళ్తుండగా తాడినాడ శివారు సున్నంపూడికి చెందిన చిప్పల నాగరాజు(23), చింతా కృష్ణంరాజు ఆకివీడులో పనులు చూసుకొని బైక్‌పై ఇంటికి తిరిగి వెళ్ళుతుండగా ఉప్పుటేరు సమీపంలో ఆర్టీసీ బస్సును వేగంగా కుడివైపు ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో నాగరాజు అక్కడికక్కడే మరణించగా.. కృష్ణంరాజును ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన కారు..

▸ బెలూన్లు ఓపెన్ కావడంతో తప్పిన ప్రమాదం



డివైడర్‌ను ఢీకొని మధ్యలో నిలిచిన కారు

ఉంగుటూరు, జూన్ 5 : జాతీయ రహదారిపై కైకరం వద్ద ఏలూరు నుంచి తాడేపల్లిగూడెం వైపు వస్తున్న కారు అదుపు తప్పి డివైడర్ మధ్యలో నిలిచింది. ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు బంధువులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదం జరిగినట్టు సమాచారం. స్థానికులు తక్షణం స్పందించడంతో కారులోని బెలూన్లు ఓపెన్ కావడంతో అందరూ సురక్షితమని స్థానికులు తెలిపారు.

బోర్డు తిప్పేసిన ప్రైవేట్ బీమా కంపెనీ !

▸ భీమవరంలో బాధితుల గగ్గోలు

భీమవరం క్రైం, జూన్ 5 : భీమవరం పట్టణంలోని ఓ ప్రైవేటు సంస్థ ప్రతినిధుల ఆచూకీ లేకపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. తక్కువ సొమ్ముతో ఎక్కువ జీవిత బీమా పొందవచ్చని నమ్మించారు. భీమవరం పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది నమ్మారు. కొందరు నుంచి రూ.15వేలు.. రూ.25వేలు వరకు వసూలు చేశారు. నెల రోజులుగా కార్యాలయం తెరుచుకోకపోవడంతో అనుమానం వచ్చింది. ఫోన్‌లు పనిచేయకపోవడంతో కార్యాలయ వద్దకు వచ్చి వెళ్తున్నారు. సొమ్ము కట్టించుకున్న వారు సమాధానం ఇవ్వకపోతే పోలీసులను ఆశ్రయిస్తామని బాధితులు కొందరు చెప్పారు. ఈ విషయమై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న ఇద్దరిపై కేసు

భీమడోలు, జూన్ 5 :కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేశామని భీమడోలు ఎస్‌ఐ సుధాకర్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలివి.. బుధవారం సాయంత్రం నిడమర్రు మండలం తోకలపల్లి గ్రామానికి చెందిన బలే సుబ్బరాజు, బలే నరేష్ ఏలూరు పరిసర ప్రాంతాల్లోని చికెన్ సెంటర్ల వద్ద కోళ్ల వ్యర్థాలను సేకరించి కొల్లేరు పరిసర ప్రాంతాల్లో అమ్ముకునేందుకు తీసుకు వెళ్తున్నారు. భీమడోలు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకుని వారిద్దరిపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

కైకరంలో చికెన్ దుకాణం, జనసేన జెండా దిమ్మె ధ్వంసం

ఉంగుటూరు, జూన్ 5 : ఉంగుటూరు మండలంలో కౌంటింగ్ ఫలితాలు వెలువడిన కొద్దిగంటల్లో బుధవారం తెల్లవారుజామున కైకరంలోని ఒక చికెన్ దుకాణాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ దుకాణంలోని ఫర్నిచర్‌తో పాటు చికెన్‌ను ఉడక బెట్టే మిషన్, దిమ్మెను ధ్వసం చేశారు. విద్యుత్ మీటర్‌ను ధ్వంసం చేశారు. పక్కనే ఉన్న జనసేన దిమ్మెను పగుల గొట్టారు. ఈ విషయమై చేబ్రోలు పోలీసులు సంఘటనా ప్రాంత దుకాణాన్ని పరిశీలించారు.





కైకరంలో ధ్వంసమైన చికెన్ దుకాణం, జనసేన జెండా దిమ్మె దృశ్యాలు

టీచర్లకు డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వాలి

డీఈవోకు యూటీఎఫ్ వినతి

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 5: ఎన్నికల విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులందరికీ అన్ని నియోజకవర్గాల్లో స్థానిక ఎంఈవోల ద్వారా డ్యూటీ సర్టిఫికెట్లను అందజేయాలని యూటీఎఫ్ నేతలు కోరారు. ఈ మేరకు కలెక్టర్‌కు ప్రాతినిధ్యం చేయాలని డీఈవో అబ్రహంను యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ కోరారు. నూతన విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాల బాలబాలికలకు అందజేసే విద్యాకానుక కిట్లను నేరుగా స్కూలు పాయింట్లకు సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ఏజెన్సీ మండలాల టీచర్లకు హెల్త్‌కార్డులు ఇచ్చేందుకు సంబంధిత డీడీవోలు ఉపాధ్యాయుల సమాచారాన్ని ఎంప్లాయిస్ హెల్త్ సర్వీసెస్ (ఈహెచ్ఎస్) ట్రస్టుకు పంపించడానికి డీఈవో కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన టెన్త్ పరీక్షల నిర్వహణ విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ నిబంధనల ప్రకారం పారితోషికం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లకొరత తీవ్రంగా ఉందని, ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో అసలు ఉపాధ్యాయులులేని స్కూళ్ళుకూడా ఉన్నందున ఇతర పాఠశాలలనుంచి సర్దుబాటుచేయాలని కోరారు. నాడు-నేడు కార్యక్రమంలో చేపట్టిన కొన్ని పాఠశాలలకు తరగతి గదుల నిర్మాణానికి నిధులు విడుదలకాక పోవడంవల్ల నూతన విద్యా సంవత్సరంలో తరగతుల నిర్వహణ ఇబ్బందికరంగా ఉంటుందని, ఇటువంటి అసంపూర్తి నిర్మాణాలను పూర్తిచేసేందుకు మంజూరైన నిధులు విడుదలయ్యేలా కృషిచేయాలని అభ్యర్థించారు. హైస్కూల్ ప్లస్‌లో పనిచేస్తున్న పీజీటీలు ఏప్రిల్ 23 వరకు పనిచేసి, తిరిగి జూన్ 1 నుంచే ఇంటర్మీడియట్ తరగతులను ప్రారంభిస్తుండడంవల్ల సెలవులు నష్టపోతున్నారని, వీరికి ఇంటర్‌బోర్డు నిబంధనల ప్రకారం మార్చి 31 చివరి పనిదినం ఉండేలా చూస్తే సెలవుల్లో వ్యత్యాసాన్ని పరిష్కరించవచ్చని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. డీఈవోను కలసిన యూటీఎఫ్ జిల్లా నాయకుల్లో శివ శంకరరావు, మోహన్‌రావు, ప్రసాద్ తదితరులున్నారు.

నీట్‌లో ప్రతిభ కనబరిచిన సాయి ప్రణవ్

ఏలూరు ఎడ్యుకేషన్, జూన్ 5: నీట్ యూజీ-2024లో ఏలూరు ఎస్‌ఆర్‌ఐ జూనియర్ కళాశాల విద్యార్థి కేహెచ్ సాయి ప్రణవ్ 705/720 మార్కులు సాధించి జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ సాధించాడని కళాశాల సీఈవో వి.తులసీరామ్ బుధవారం తెలిపారు. టాపర్ ప్రణవ్‌ను, అతని తల్లిదండ్రులను బుధవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సత్కరించామన్నారు. విద్యార్థిని ఎస్‌ఆర్‌ఐ కళాశాలల సెక్రటరీ, కరస్పాండెంట్ అలపాటి రాజేంద్రప్రసాద్, ఛైర్మన్ అలపాటి రవీంద్ర తదితరులు అభినందించారు. ప్రిన్సిపాల్స్ కనకరత్నం, మురళీకృష్ణ, ప్రభాకరరావు, సత్యనారాయణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టా విజయంపై యాదవ సంఘం హర్షం

ఏలూరు రూరల్, జూన్ 5: ఏలూరు ఎంపీగా పుట్టా మహేష్‌యాదవ్ ఘన విజయం సాధించడంపై యాదవ సంఘం ప్రతినిధులు అభినందనలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చిదరబోయిన శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడు కిలారపు శ్రీనివాసరావు, ఉక్కుసూరి గోపాలకృష్ణ, గొర్ల రామారావు, చిట్టిబోయిన సాయిబాబు, నగర అధ్యక్షుడు బొట్టా అజయ్ తదితరులు అభినందనలు తెలిపారు. ఏలూరు ఎంపీగా మొట్టమొదటిసారిగా యాదవ కులానికి చెందిన పుట్టా మహేష్‌యాదవ్ గెలిచి చరిత్ర సృష్టించాడని, ఇది రాష్ట్రంలో ఉన్న యాదవులు అందరి విజయం అన్నారు. నూజివీడు నుంచి కె.పార్థసారథి, గాజువాక నుంచి టి.శ్రీనివాసరావు, విశాఖ నుంచి వంశీకృష్ణశ్రీనివాస్, యనమల దివ్య, చీరాల నుంచి ఎం.ఎం కొండయ్యారావు, మైదుకూరు నుంచి పుట్టా సుధాకర్, గన్నవరం నుంచి సత్యకుమార్ యాదవ్ గెలుపొందడంపై హర్షం ప్రకటించారు. వారంతా ప్రజా సంక్షేమంతో పాటు యాదవ కులస్థుల సంక్షేమానికి, అభివృద్ధికి కృషిచేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

కూటమి అభ్యర్థుల విజయంపై వీఆర్వోల సంఘం హర్షం

ఏలూరు రూరల్, జూన్ 5: ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై ఏపీ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజురవీంద్రరాజు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన తరపున ఎన్నికైన ఎంపీ, ఎమ్మెల్యేలకు అభినందనలు తెలియజేశారు.



గర్భిణులను పరీక్షిస్తున్న డాక్టర్ కృష్ణకిషోర్

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

లింగపాలెం, జూన్ 5: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని కె.గోకవరం పీహెచ్‌సీ వైద్యాధికారి కృష్ణకిషోర్ అన్నారు. అన్నపనేనివారిగూడెంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పలువురు గ్రామస్థులకు వైద్య సహాయం అందించారు. ముఖ్యంగా గర్భిణులు, ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలని, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కడుపులోని పిండం కూడా ఎదుగుదల బావుంటుందన్నారు. వాతావరణ పరిస్థితులు మారుతున్న సందర్భంగా ప్రజలు ఆరోగ్య విషయాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇళ్లలో మురుగునీరు నిల్వకుండా చూసుకోవాలని, మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రతిరోజూ గ్రామాల్లో పర్యటించాలని, ఆరోగ్య పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఏఎన్ఎం మల్లిక, ఎంఎల్‌హెచ్‌వి ప్రశాంతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



చంద్రబాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎంపీ పుట్టా మహేష్‌యాదవ్

చంద్రబాబును కలసిన

బడేటి, పుట్టా మహేష్



చంద్రబాబును కలసిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు రూరల్, జూన్ 5: ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యేగా గెలిచిన పుట్టా మహేష్ యాదవ్, బడేటి చంటి బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలసి పుష్పగుచ్ఛం అందించారు. ఏలూరు ఎంపీగా పుట్టా మహేష్ యాదవ్ భారీ విజయం సాధించారు. ఉదయం చంద్రబాబు నివాసానికి చేరుకుని మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. మహేష్ యాదవ్ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో తమ గెలుపు ప్రజలకు అంకితం అన్నారు. కూటమి సహకారమే తన విజయానికి కారణమని స్పష్టం చేశారు. ఈ గెలుపును చంద్రబాబుకు కానుకగా అందిస్తున్నానని చంద్రబాబు, లోకేశ్ సహకారంతో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా ఘన విజయం సాధించిన బడేటి రాధాకృష్ణయ్య (చంటి) చంద్రబాబును కలసి శాలువాకప్పి అభినందించారు. టీడీపీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు కీలకపాత్ర పోషించారని, పార్టీని ఆదరించారని బడేటి చంటి అన్నారు. ఆయన వెంట గన్ని వీరాంజనేయులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌ను కలసిన ధర్మరాజు, బాలరాజు

ఉంగుటూరు: ఎన్నికల్లో జనసేన పార్టీ ఘన విజయం సాధించడంతో పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌ను ఉంగుటూరు ఎమ్మెల్యేగా గెలిచిన పత్సమట్ల ధర్మరాజు బుధవారం మంగళగిరిలో కలిశారు. పార్టీ విజయంతో పాటు భవిష్యత్ ప్రణాళికలపై చర్చించినట్లు ధర్మరాజు వివరించారు. అనంతరం పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి, తెనాలి ఎమ్మెల్యేగా గెలుపొందిన నాదెండ్ల మనోహర్‌ను కలసి ధన్యవాదాలు తెలిపారు.

● కొయ్యలగూడెం: పోలవరం ఎమ్మెల్యేగా గెలుపొందిన చిర్రి బాలరాజు జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను కలిశారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని పవన్‌కల్యాణ్ తమకు తెలిపారని బాలరాజు తెలిపారు.



చింతలపూడిలో ముత్తారెడ్డిని సన్మానించిన కార్యకర్తలు



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, నేతలు



లింగపాలెంలో కేక్‌కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



పోలవరంలో కేక్ కట్ చేస్తున్న జనసేన నేతలు

కూటమి ఖుషీ

కేక్ కట్ చేసి సంబరాలు చేసిన టీడీపీ, జనసేన శ్రేణులు

బుట్టాయగూడెం, జూన్ 5: తెలుగుదేశం పార్టీ చారిత్రత్మక విజయాన్ని సాధించిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేష అన్నారు. జంగారెడ్డిగూడెం ఎమ్మెల్యే సొంగ రోషన్‌కుమార్ క్యాంపు కార్యాలయం వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో శేష మాట్లాడారు. ఏలూరు ఎంపీగా పుట్టా మహేష్‌కుమార్ యాదవ్, చింతలపూడి ఎమ్మెల్యేగా సొంగ రోషన్‌కుమార్‌ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ప్రజల విజయమని, జగన్మోహనరెడ్డిని సీఎం పదవి నుంచి దించేయాలని కసితో ఓట్లు వేసి గొప్ప విజయాన్ని అందించినట్లు తెలిపారు. విజయంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని భవిష్యత్‌లో అమరావతిని రాజధానిగా చేయడమే కాకుండా పోలవరాన్ని పూర్తిచేసి పరిశ్రమల స్థాపనకు, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల రాజేష్, సీహెచ్.ఇంద్రాణి, గురుజు ఉమామహేశ్వరి, గంటా శ్రీను, సింహాద్రి రవి, దండే పద్మ తదితరులు పాల్గొన్నారు.

● లింగపాలెం: తెలుగుదేశంపార్టీ విజయంపై మండలంలో నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కూటమి విజయంపై సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి గ్రామస్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. గ్రామాల్లో తెలుగుదేశం అనేక సంక్షేమ పథకాలను చేపడుతుందని, చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళతారని, అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చంద్రబాబు నాయుడు మారుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గరిమెళ్ళ చలపతిరావు, మోరంపూడి మల్లికార్జునరావు, ముసునూరి రాము, గారపాటి బుజ్జియ్య, గుత్తా సత్యసాయివరప్రసాద్, కె.వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, అసిలేటి అజయ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● కామవరపుకోట: చింతలపూడి ఎమ్మెల్యేగా సొంగా రోషన్‌కుమార్ విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఐక్యంగా కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ అన్నారు. పాతూరులో బుధవారం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ అమలు జరుగుతాయన్నారు. ఎన్డీఏ విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ జిజ్జూరి బాబీ, అడమిల్లి సర్పంచ్ గూడపాటి కేశవరావు, వజీర్ ఖాన్, ఘంటా గోపి, కంచర్ల పుల్లాజి, బొబ్బిలి వేణుబాబు, యలమర్తి రాంబాబు, పాకలపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

● పెదవేగి: ఎమ్మెల్యేగా విజయం సాధించిన చింతమనేని ప్రభాకర్‌ను అభినందించడానికి నియోజకవర్గం నలుమూలలనుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. దుగ్గిరాలలోని చింతమనేని ప్రభాకర్ నివాసం అభిమానుల తాకిడితో కిటకిటలాడింది. నాలుగు మండలాల నుంచి టీడీపీ శ్రేణులు అధిక సంఖ్యలో దుగ్గిరాల చేరుకుని, ప్రభాకర్‌ను ఘనంగా సత్కరించారు. ప్రభాకర్ మాట్లాడుతూ ఈ విజయం కార్యకర్తలకు అంకితమన్నారు. భారీ ఆధిక్యాన్ని అందించిన ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.

● చింతలపూడి: నియోజకవర్గంలో సమష్టి కృషివల్లే విజయం సాధించగలిగామని నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయనను పట్టణ కార్యకర్తలు శాలువా కప్పి సన్మానించారు. ముత్తారెడ్డి మాట్లాడుతూ రోషన్‌కుమార్ సేవా దృక్పథం, కూటమి నేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ నియోజకవర్గం పై దృష్టిపెట్టడం అనూహ్యమైన విజయం సాధించామన్నారు. ఇక ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు అమలయ్యే విధంగా నియోజకవర్గాల అభివృద్ధికి తగిన కార్యాచరణ చేయాలన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు మాటూరి వెంకటరామయ్య, కె.రాజారెడ్డి, తాటి మహీంద్ర, రాజారత్నం, మున్నా, అట్లూరి శ్రీనివాసరావు, కంభం రమేష్, కంచర్ల శ్రీనివాస్, పలువురు నందిపాం నాగేశ్వరరావు, పలువురు పాల్గొని మాట్లాడారు.

జన సేన కార్యాలయాల వద్ద సందడి

ఏలూరు కార్పొరేషన్, జూన్ 5: పవరుపేటలోని జనసేన కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. బాణసంచా కాల్చి అభిమానాన్ని చాటారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు, జనసేన నాయకులు సరిది రాజేష్, నగిరెడ్డి కాశీ నరేష్, బొత్స మధు, వీరంకి పండు, నిమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ పుట్టా మహేష్‌కుమార్‌ను కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌ను కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జన సైనికులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

● పోలవరం: మండలంలో జనసేన పార్టీ కార్యాలయంలో గునపర్తి చిన్ని ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు సందడి చేశారు. చిర్రి బాలరాజు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో కూటమి నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. చెంచాని ప్రసాద్, వారాడి సత్తిబాబు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

● కుక్కునూరు: మండలంలో కూటమి సంబరాలు భారీ ఎత్తున నిర్వహించుకున్నారు. ప్రతీ గ్రామంలో ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. కష్టపడి పని చేసినందుకు ఫలితం దక్కిందని కూటమి నాయకులు, కార్యకర్తలు ఒకరిని ఒకరు అభినందించుకుంటున్నారు. మండల ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే, ఎంపీ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని టీడీపీ మండల అధ్యక్షుడు మునిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. జనసేన మండల అధ్యక్షుడు యుగంధర్, టీడీపీ నాయకులు కోటగిరి సత్యనారాయణ, పిచ్చుక రాజు, మంత్రి గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

● భీమడోలు: రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం, బీజేపీ, జనసేన భారీ విజయం సాధించడంపై భీమడోలులో జనసేన నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ప్రత్తిమదన్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, సునీల్, సత్యకృష్ణ, అజయ్, పెద్దిరాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

● కొయ్యలగూడెం: ఎమ్మెల్యేగా గెలుపొందిన చిర్రి బాలరాజును పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందించారు. బుధవారం ఉదయం నుంచి నియోజవకర్గంలోని వివిధ మండలాల నుంచి తరలివచ్చి పుష్పగుచ్ఛలతో అభినందనలు తెలిపారు.









దుగ్గిరాలలో చింతమనేనిని అభినందిస్తున్న నేతలు, కార్యకర్తలు, కుక్కునూరు, భీమడోలులో కేక్ కట్ చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలు, బాలరాజుకు అభినందనలు తెలుపుతున్న కొయ్యలగూడెం నాయకులు, కార్యకర్తలు

లక్ష్మీగణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు కార్పొరేషన్, జూన్ 5: ఎమ్మెల్యేగా విజయం సాధించిన బడేటి చంటి విజయం సత్రంపాడులోని లక్ష్మీగణపతిని దర్శించుకుని గరికతో అర్చన జరిపి బెల్లం నివేదనలు సమర్పించారు. ఆలయ అర్చకులు రాఘవేంద్రశర్మ నుంచి ఆశీస్సులు పొందారు. ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ లక్ష్మీగణపతి స్వామి ఆశీస్సులు, ఓటర్ల మహాశయుల అభిమానులు, తమ కుటుంబంపై ఉన్న నమ్మకంతో తనను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి నిరంతరం సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వన్‌టౌన్‌లోని కుండీ సెంటర్ వద్ద గల విఘ్నేశ్వరస్వామి మందిరం వద్ద బుధవారం ఆలయ ధర్మకర్త గంపా చిన్న ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణను ఏర్పాటు చేశారు. తొలుత విఘ్నేశ్వరస్వామికి అభిషేకాలు, అర్చనలు చేశారు. గరికతో అర్చన జరిపి బెల్లం నివేదనలు సమర్పించారు.

ఏపూరులో ఘనంగా హనుమజ్జయంతి

పెదపాడు, జూన్ 5: ఏపూరులో రైల్వే ఫ్లైఓవర్ వద్ద సీతారామ దాసాంజనేయ స్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. విశేషాలంకరణలో వున్న స్వామివారిని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు చేశారు. మహా అన్న సమారాధనలో పెద్దసంఖ్యలో భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కుతీర్చుకున్న చంద్రబాబు అభిమాని

చింతలపూడి, జూన్ 5: ఎన్నికల్లో కూటమి విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని చింతలపూడికి చెందిన పొట్టి జగన్నాథం మొక్కుకున్నారు. కూటమి విజయంతో ద్వారకాతిరుమలకు కాలినడకన వెళ్ళి తలనీలాలు సమర్పించి స్వామిని దర్శించుకున్నారు.

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరం

ఏలూరు కలెక్టరేట్, జూన్ 5: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ఉత్సాహంగా సాగుతుంది. విద్యార్థులకు రీసోర్స్‌పర్సన్ డి.శ్రీవల్లీ నీతికథలు బోధించారు. అనంతరం యోగా, మెమోరీగేమ్స్ ఆడించారు. ఆర్.విజయ్‌కుమార్, బాలవికాస నిపుణులు చిన్నారులకు గ్రంథాలయం పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రరియన్ ఏ.నారాయణ రావు, గ్రంథాలయం సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



వేసవి శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

చదువు, ఆటపాటల్లో రాణించాలి

లింగపాలెం, జూన్ 5: విద్యార్థులు చదువు, ఆటపాటల్లో రాణించాలని, జ్ఞాపకశక్తి పెరుగుదల కోసం వివిధ అభ్యాసనాలు, ఆసనాలను నేర్చుకోవాలని గ్రంథాలయాధికారి సీహెచ్.వెంకటరమణ అన్నారు. ధర్మాజీగూడెం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా విద్యార్థులకు తెలుగు గ్రామర్, జ్ఞాపకశక్తి పెరుగుదల కొరకు వివిధ రకాల ఆసనాలను విద్యార్థులకు నేర్పించారు. గణితశాస్త్రంలోని మెళుకువలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు తెలుగు గ్రామర్, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించి క్లాసులు నిర్వహించారు. విద్యార్థులకు తెలుగు గ్రామర్, జనరల్ నాలెడ్జ్‌పై ప్రత్యేక తరగతులు నిర్వహించి పోటీ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులచే చెస్, ఖోఖో, వివిధ ఆటలు ఆడించారు. ఎం.జ్యోతిప్రియాంక, ఏ.వి నారాయణ, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



యోగా నేర్చుకుంటున్న విద్యార్థులు

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

భీమడోలు, జూన్ 5: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని మానవత స్వచ్ఛంద సంస్థ కెరియర్ గైడెన్స్ జిల్లా డైరెక్టర్ ఉమా మహేశ్వరరావు అన్నారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై శిక్షణ తరగతులు నిర్వహించారు. నీతి కథలు, పుస్తక సమీక్షలు రాసారు. క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథపాలకుడు శ్రీనివాస్, మండే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ ఇస్తున్న ఉమా మహేశ్వరరావు

విద్యుత్ సరఫరా నిలుపుదల

టి.నరసాపురం, జూన్ 5: విద్యుత్ మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని జంగారెడ్డిగూడెం డీఈఈ పి.రాధాకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజుపోతేపల్లి 33-11 కె.వి సబ్‌స్టేషన్ పరిధిలోని కేతవరం 11 కేవీ ఫీడర్ ఆర్‌డీఎస్ఎస్ పనులు ఈనెల 6 నుంచి 9 వరకు ఉదయం 8 గంటల మధ్యాహ్నం 2 గంటల వరకు పనులు జరుగుతున్నాయన్నారు. ఆ సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.









ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తమకుమార్, రెడ్‌క్రాస్ ఆవరణ, రైల్వే స్టేషన్ ఆవరణ, పోలవరంలో మొక్కలు నాటుతున్న అటవీ అధికారులు

మొక్కల పెంపకంతో

పర్యావరణ పరిరక్షణ

ఏలూరు క్రైం, జూన్ 5: ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమకుమార్ కోరారు. జిల్లా కోర్టు ఆవరణలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. కోర్టు ఆవరణలో న్యాయాధికారులు, బార్ అధ్యక్షుడు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మొక్కలు నాటారు. పురుషోత్తమ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించడానికి మొక్కలను నాటుతున్నామన్నారు. వాతావరణ సమతుల్యత పాటించాలంటే మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు విధిగా చెట్ల పెంపకం చేపట్టాలని, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్‌బ్యాగ్‌లను, కాటన్ బ్యాగ్‌లను ఉపయోగించాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార కార్యదర్శి అదనపు సీనియర్ సివిల్ జడ్జి కేకేవీ.బులికృష్ణ, బార్ అధ్యక్షుడు అబ్బినేని విజయ్‌కుమార్ మాట్లాడారు. న్యాయాధికారులు ఎస్.వాసుదేవ్, బి.రచన, కె.స్పందన, వీపీ కె సీతారాం, ఏపీపీలు పీహెచ్ రాజేంద్రప్రసాద్, రామాంజనేయులు, తిగిరిపల్లి సుబ్బారావు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ ఆవరణలో ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి వారి సిబ్బంది కలసి మొక్కలను నాటారు. ఛైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మొక్కలను నాటాలని, ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించాలన్నారు. భూమికి హాని కలిగించే ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యుడు చక్రవర్తి, రెడ్‌క్రాస్ వలంటీర్లు ఎ.సూర్యనారాయణ, నాగరాజు, శ్రీనివాస్, హర్ష, సుధీర్, జయశ్రీ పలువురు పాల్గొన్నారు.

ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్ ఆవరణలో రైల్వే అధికారులుమొక్కలను నాటారు. ప్రయాణికులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ పరిరక్షణ జాగ్రత్తలను తెలియజే పోస్టర్‌ను విడుదల చేశారు. రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● పెదపాడు: పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డ్వామా పీడీ రాము తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలపర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మొక్కలు నాటారు. పీడీ రాము మాట్లాడుతూ వాతావరణం కాలుష్యం బారినపడకుండా స్వచ్ఛమైన ప్రాణవాయువులు పొందేందుకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలన్నారు. ఖాళీస్థలాలు వున్నవారు మొక్కలు నాటేందుకు ఆసక్తి తెలియజేస్తే జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మొక్కలు అందించడం జరుగుతుందన్నారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● పెదవేగి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత కావాలని సీడీపీవో కె.విజయలక్ష్మి అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెదవేగిలోని అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో విజయలక్ష్మి మొక్కలు నాటారు. మొక్కల పెంపకాన్ని ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా చేపట్టాలన్నారు. వాతావరణంలో పెరుగుతున్న వేడి, కాలుష్యం నుంచి మొక్కలు రక్షణ కల్పిస్తాయని చెప్పారు. చెట్ల పెంపకంతో ప్రాణాధారమైన ఆక్సిజన్ స్థాయి పెరుగుతుందని, వర్షాలు సమృద్ధిగా పడి, పంటలు పుష్కలంగా పండే అవకాశం ఉంటుందని ఆమె చెప్పారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని ఆమె వివరించారు. సూపర్‌వైజర్ సీహెచ్.పార్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, అనూరాధ, మల్లిక పాల్గొన్నారు.

● కామవరపుకోట: రావికంపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని స్కౌట్స్ గైడ్స్ విద్యార్థులు నిర్వహించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రపరిచి మొక్కలు నాటారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని హెచ్ఎం ఉమ్మడి భీమరాజు, బిరుదుగడ్డ నాగేశ్వరరావు తెలిపారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలంటూ గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు.

● పోలవరం: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో పోలవరం మండలం వింజరం సచివాలయం వద్ద మొక్కలు నాటి ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని డీఆర్వో ఎ.సూరిబాబు సూచించారు. ఎఫ్‌బీవోలు కె.భాను ప్రవీణ్, డి.రాజేష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● చింతలపూడి: పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలను నాగేశ్వరరావు మొక్కలు నాటారు. పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దీనివల్ల కాలుష్యం నుంచి బయటపడి ఆరోగ్యవంతమైన సమాజంతో మానవ మనుగడ పదిలంగా ఉంటుందన్నారు. బీబీ.సత్యనారాయణ, ఎమ్డీ అక్బర్ అలీ, న్యాయవాదులు మన్నెం వెంకటేశ్వరరావు, సూరయ్య విజయరావు పాల్గొన్నారు.

● జీలుగుమిల్లి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని జంగారెడ్డిగూడెం అటవీ రేంజ్ అధికారులు మొక్కలు నాటారు. రాచన్నగూడెం సమీప అటవీ భూమిల్లో ఖాళీ ప్రదేశంలో కొద్ది రోజుల క్రితం నరికి వదిలేసిన చెట్ల మోడులను తొలగించారు. వాటి స్థానంలో పలు మొక్కలు నాటారు. పర్యావరణ హితం కోరే ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. రేంజ్ అధికారి ఎస్‌కె.వలీ, సబ్ డీఎఫ్‌వో వెంకటసుబ్బయ్య ఎఫ్ఎస్‌వో దినేష్ ఉన్నారు.









మొక్కలు నాటిన రావికంపాడు హైస్కూలు, చింతలపూడి కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పెదవేగి అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో, రాచన్నగూడెంలో మొక్కలు నాటిన అటవీశాఖ అధికారులు

నూజివీడు పట్టణంలో టీడీపీ హవా

- 26 వార్డుల్లో టీడీపీ మెజార్టీ
- 6 వార్డులకే పరిమితమైన వైసీపీ

నూజివీడు టౌన్, జూన్ 5: సార్వత్రిక ఎన్నికల్లో నూజివీడు నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ 12,300 ఓట్లు మెజారిటీ సాధించగా, మెజారిటీ అగ్రభాగం నూజివీడు మున్సిపాలిటీ నుంచే రావడం విశేషం. నూజివీడు పట్టణం సాధారణంగా కాంగ్రెస్ సాంప్రదాయ ఓటు ఉండగా, వైసీపీ ఏర్పడిన అనంతరం కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైసీపీకి మళ్లింది. నూజివీడు పట్టణం దాదాపుగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకటప్రతాప్ అప్పారావు ఆధిపత్యంలోనే ఉందని చెప్ప వచ్చు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం అందుకు విరుద్ధంగా ఇక్కడ తెలుగుదేశం పార్టీ పసుపు జెండా ఎగురవేసింది. నూజివీడు మున్సిపల్ పరిధిలో మొత్తం 32 వార్డులు ఉండగా, కేవలం ఆరు వార్డులు మినహా, మిగిలిన వార్డుల్లో టీడీపీదే మెజార్టీగా కనిపించింది. గత మున్సిపల్ ఎన్నికల్లో ఇక్కడ 25 కౌన్సిలర్ స్థానాలు వైసీపీ గెలుచుకోగా, తెలుగుదేశంపార్టీ కేవలం ఏడుస్థానాలతోనే సరిపెట్టుకుంది. 2019 ఎన్నికల్లో నూజివీడు మున్సిపాలిటీ పరిధిలో వైసీపీకి 5,500 వరకు ఓట్ల మెజార్టీ వచ్చింది. అయితే ఈ ఎన్నికల్లో 5,500 ఓట్లను సమం చేసి 4,731 ఓట్ల మెజార్టీని టీడీపీ సాధించడం విశేషం.ప్రస్తుత ఓట్ల లెక్కింపులో నూజివీడులోని 1 నుంచి 13 వార్డులు, 15 నుంచి 18 వార్డులు, 22, 24, 26 నుంచి 32 వార్డుల్లో టీడీపీ స్పష్టమైన ఆధిక్యత కనబర్చగా వైసీపీ కేవలం 14,19,20,21,23,25 వార్డులలో మాత్రమే ఆధిక్యత కనబరిచింది.



పది గ్రామాల్లో ఆధిక్యం

ముసునూరు : మండలంలో 2,307 ఓట్లు టీడీపీ మెజార్టీ సాధించింది. మండలంలో 10 గ్రామాల్లో టీడీపీ ఆధిపత్యం కొనసాగగా, ఆరు గ్రామాల్లో వైసీపీ స్వల్ప ఆధిక్యాన్ని సాధించింది. వైసీపీ కంచుకోటగా ఉన్న రమణక్కపేటలో 433 ఓట్ల మెజార్టీని టీడీపీ సాధించింది. అలాగే కాట్రేనిపాడులో 397 ఓట్లు, గుళ్ళపూడిలో 381, చెక్కపల్లిలో 338, గోపవరంలో 299, వలసపల్లిలో 151, సూరేపల్లిలో 148, యల్లాపురంలో 63, బలివేలో 62, అక్కిరెడ్డిగూడెంలో 35 ఓట్ల మెజారిటీని టీడీపీ సాధించింది. వైసీపీ మాత్రం లోపూడిలో 107, ముసునూరులో 87, చింతలవల్లిలో 63, కొర్లకుంటలో 196, వేల్పుచర్లలో 420, చిల్లబోయినపల్లిలో 22తో మొత్తం 895 ఓట్ల మెజారిటీ సాధించింది. గత ఎన్నికలతో పోలిస్తే ఈ గ్రామాల్లో వైసీపీ మెజారిటీ తగ్గిందని చెప్పవచ్చు. 2019 ఎన్నికల్లో ముసునూరు మండలంలో 2,700 మెజారిటీని వైసీపీ సాధించగా, ఈ ఎన్నికల్లో ఆ మెజారిటీతో సమం చేసి 2307 ఓట్ల మెజారిటీని టీడీపీ సాధించటం విశేషం.

నూజివీడు పట్టణంలో టీడీపీ జెండా ఎగురవేస్తాం

నూజివీడు : నూజివీడు పట్టణంలో టీడీపీ జెండాను ఎగురవేస్తామని, నూజివీడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, నూజివీడు పట్టణ టీడీపీ అధ్యక్షుడు మల్లిశెట్టి జగదీష్ అన్నారు. నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధించిన నేపథ్యంలో నూజివీడులో వారు విలేకర్లతో మాట్లాడారు. నూజివీడు టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించిన కొలుసు పార్థసారధికి నూజివీడు మున్సిపాలిటీలోనూ 4,731 ఓట్ల మెజారిటీ రావడం ఆనం దంగా ఉందన్నారు. మున్ముందు నూజివీడు మున్సిపాలి టీని కూడా టీడీపీ దక్కించుకుంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో నూజివీడు పట్టణ టీడీపీ కార్యదర్శి పల్లి నాగరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


విలేఖర్లతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

మొక్కులు తీర్చుకున్న టీడీపీ నాయకులు


మొక్కులు తీర్చుకున్న అల్లూరు గ్రామ టీడీపీ నాయకులు

ముదినేపల్లి, జూన్ 5 : ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించడంతోపాటు కైకలూరు నుంచి కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ విజయం సాధించడంతో ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం మొక్కులు చెల్లించుకున్నారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు దావు నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం దాసరి శ్రీను, శీలం సురేష్, ముండ్రు బాలరాజు, పత్తి శివ, సింగరాతి దుర్గా ప్రసాద్ తదితరులు అల్లూరు నుంచి సింగరాయపాలెం శ్రీవల్లీదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం వరకు పాదయాత్రగా వెళ్లి ఆ దేవస్థానంలో మొక్కులు తీర్చుకు న్నారు. నాగరాజు తల నీలాలు సమర్పించారు. పాదయాత్రలో పాల్గొన్న వారిని టీడీపీ నియోజకవర్గ నాయకులు బీకేఎం నాని, పూల రామచంద్రరావు, కోడూరు శేషుబాబు, బొంగు రవికుమార్ అభినందించారు.

రాక్షస పాలన అంతం


ముద్దరబోయినతో టీడీపీ నాయకులు

నూజివీడు, జూన్ 5: ఎన్నికల్లో కూటమి సాధించిన విజయాలతో రాష్ట్రంలో నెలకొన్న రాక్షస పాలన అంతమొందిందని, ఇంకా నవ్యాంధ్ర అభివృద్ధి పథంలో సంక్షేమ పాలనలో కొనసాగుతుందని, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. టీడీపీ కూటమి విజయం సాధించిన నేపథ్యంలో నూజివీడులోని ఆయన కార్యాలయంలో టీడీపీ శ్రేణులు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రావడంతో రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం, పరిశ్రమల స్థాపన శరవేగంగా సాగుతుందన్నారు. అలాగే చంద్రబాబు రూపకల్పన చేసిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యంగా ఆయన పాలన సాగుతుందని ముద్దరబోయిన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ తాళం వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు అక్కినేని సత్యనారాయణ, నెరుసు శ్రీనివాసరావు, జలసూత్రం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమిది చారిత్రాత్మక విజయం


సమావేశంలో మాట్లాడుతున్న అంద్రాజు శ్రీనివాస్

కలిదిండి, జూన్ 5 : సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి గెలుపుపై టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంద్రాజు శ్రీనివాస్, కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మట్టగుంటలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాయలసీమలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ కూటమి చారిత్రాత్మక విజయం సాధించిందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మద్దతు ఇచ్చి కూటమి గెలుపులో కీలక పాత్ర పోషించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో కూటమి నాయకులు నాగిడి వీరబ్రహ్మం, అంద్రాజు దుర్గారావు, వడుగు గణపతి, కోకా తాతయ్య, నల్లమోతు వెంకటేశ్వరరావు, తిరుమాని గోపాలకృష్ణ, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ, ఏఎంసీ చైర్మన్ పదవులకు రాజీనామా

కలిదిండి, జూన్ 5 : కలిదిండి సొసైటీ చైర్మన్ పదవికి వడుపు రామారావు బుధవారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖను ఏలూరు డీఆర్‌కి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ఓటమి చెందడంతో నైతిక బాధ్యత వహిస్తూ నామినేట్ సొసైటీ చైర్మన్ పదవీకి రాజీనామా చేశానన్నారు. ఆయనతోపాటు సభ్యులు కూడ రాజీనామా చేశారు. అలాగే కలిదిండి ఏఎంసీ చైర్మన్ పదవీకి కొల్లాటి సత్యనారాయణ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను మార్కెట్ యార్డు కార్యదర్శి వరలక్ష్మీకి అప్పగించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి చెందడంతో నైతిక బాధ్యత వహిస్తూ నామినేటెడ్ ఏఎంసీ చైర్మన్ పదవీకి రాజీనామా చేశారు. గతేడాది డిసెంబర్ ఏడున ఏఎంసీ చైర్మన్‌గా నియమితులైన ఆయన ఆరు నెలలు పాటు ఆ పదవీలో కొనసాగారు. ఆయనతోపాటు ఏఎంసీ వైస్ చైర్మన్, పాలక మండలి సభ్యులు కూడ మూకుమ్మడిగా రాజీనామా చేసినట్లు మార్కెట్ యార్డు కార్యదర్శి వరలక్ష్మీ తెలిపారు.

కూటమి నాయకులు విజయోత్సవ ర్యాలీ


నినాదాలు చేస్తున్న టీడీపీ శ్రేణులు

మండవల్లి, జూన్ 5 :ఎన్‌డీఏ కూటమి ఎన్నికల్లో భారీ విజయం సాధించడంతో మండలంలోని గన్నవరం గ్రామంలో బుదవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ శ్రేణులు సజ్జ బాబీ, కూనపరెడ్డి కోటేశ్వరరావు, గంజాల శ్రీను, గుడివాడ గణేష్, వీరవల్లి శివయ్య, గుడివాడ మురళీ, తలపంటి ఆంజనేయులు, సింగనపూడి అప్పారావు, గుబిలి పోతురాజు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

నేత్రపర్వం.. ఏకాదశ రుద్రాభిషేకం


రుద్రాభిషేకం తిలకిస్తున్న భక్తులు

ద్వారకాతిరుమల, జూన్ 5: క్షేత్ర పాలకుడైన శివదేవుని ఆలయంలో బుధవారం ఉదయం జరిగిన మహన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషే కం భక్తులను అలరించింది. లోకకల్యాణార్థం మాస శివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకుని జరిగిన సేవ భక్తులకు కనువిందు చేసింది. ముందుగా ఆలయ పరిసరాలను పుష్పమాలికలు, మామిడితోరణాలతో సుందరీకరిం చారు. ఆ తరువాత ఆలయ గర్భాలయంలో కొలువైన శివయ్యకు అర్చకులు పండితులు వేదమంత్రోచ్ఛరణల నడుమ రుద్రా భిషేకాన్ని జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు.

కామినేనికి రికార్డు స్థాయి మెజారిటీ

ముదినేపల్లి, జూన్ 5 : సార్వత్రిక ఎన్నికల్లో కైకలూరు నియోజకవర్గం నుంచి ఘన విజయం సాధించిన కూటమి అభ్యర్థి మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌కు ముదినేపల్లి మండలంలో రికార్డు స్థాయి ఓట్ల మెజారిటీ లభించింది. ఈ మండలంలో కామినేని 10,375 ఓట్ల మెజారిటీ సాధించారు. ఇంతకు ముందు మండలంలో ఏ ఎన్నికల్లోనూ ఏ పార్టీకి లభించని అనూహ్యమైన మెజారిటీ మండలంలోని 32 గ్రామపంచాయతీల్లో 31 గ్రామాల్లో కూటమికి మెజారిటీ రాగా, ఒక్క వి.రావిగుంట గ్రామంలోనే దూలం నాగేశ్వరరావుకు 73 ఓట్ల మెజారిటీ వచ్చింది. మండలంలో అత్యధికంగా వడాలి గ్రామంలో 1,136 ఓట్ల మెజార్టీ రాగా, అత్యల్పంగా సంకర్షణపురంలో నాలుగు ఓట్ల మెజారిటీ వచ్చింది. ములకలపల్లిలో కూడా 13 ఓట్ల మెజారిటీ వచ్చింది. కూటమికి 1,010 ఓట్ల మెజారిటీ ఇచ్చి పెదగొన్నూరు గ్రామం రెండవ స్థానంలో నిలిచింది. ఇక మండలంలోని పది గ్రామాల్లో 80 నుంచి 200 లోపు 11 గ్రామాల్లో 200 నుంచి 400 లోపు, అయిదు గ్రామాల్లో 500 నుంచి వెయ్యి లోపు ఓట్ల మెజారిటీ వచ్చింది. మండలంలో వచ్చిన భారీ మెజారిటీ కూటమి నాయకుల అంచనాలకు మించి రావడంతో టీడీపీ, బీజేపీ, జనసేన వర్గాల్లో నూతనోత్సాహాన్ని నింపిది. 2019 ఎన్నికల్లో ఈ మండలంలో వైసీపీకి సుమారు 1,400 ఓట్ల మెజారిటీ రాగా, ఈ ఎన్నికల్లో పది వేల ఓట్లకు పైగా మెజారిటీ సాధించటం విశేషం. దీంతో కూటమి శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు.

భారీ విజయంతో కూటమి శ్రేణుల్లో జోష్

చాట్రాయి, జూన్ 5: నూజివీడు అసెంబ్లీ, ఏలూరు ఎంపీ స్థానాల్లో యయకొలుసు పార్థసారథి, పుట్టా మహేష్‌యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడంతో కూటమి శ్రేణుల్లో జోష్ పెరిగింది. అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం సంక్షేమ పథకాలతోనే మళ్లీ అధికారంలోకి రావాలని ప్రయత్నించి వైసీపీ భంగపడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సూపర్ సిక్స్ పథకాలకు ప్రజలు ఆకర్షితులై కూటమికి పట్టం కట్టారని అంటున్నారు. పింఛన్లు రూ.4 వేలకు పెంపు, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నెలకు రూ మూడు వేల భృతి, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు, ప్రతి మహిళకు నెలకు రూ.1,500, స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు, ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు వంట గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి కూటమి శ్రేణులు ప్రతి ఇంటికి వెళ్లి వివరించి గొప్ప విజయానికి నాంది పలికారని నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్ల పాటు మూలనపడి ఉన్న చింతలపూడి ఎత్తిపోతల పథకం, తమ్మిలేరు ప్రాజెక్టు ఆధునికీకరణ పనులు చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టగానే ప్రారంభం అవుతాయానికి శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. నూజివీడు ఎమ్మెల్యేగా ఎన్నికైన కొలుసు పార్థసారథి, ఏలూరు ఎంపీగా ఎన్నికైన పుట్టా మహేష్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో చింతపూడి ఎత్తిపోతల పథకం, తమ్మిలేరు ప్రాజెక్టు ఆధునికీకరణకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి పనులు పూర్తిచేసి మెట్ట ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. ఇవి పూర్తి కావడం తథ్యమని రైతులు ప్రజలు నమ్మకంతో ఉన్నారు.

రిటైర్డ్ డీజీని కలిసిన పార్థసారధి


పార్థసారధిని సత్కరిస్తున్న వెంకటేశ్వరరావు

నూజివీడు, జూన్ 5: నూజివీడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించిన కొలుసు పార్థసారధి విజయవాడలో రిటైర్డ్ డీజీ ఏబీ వెంకటేశ్వరరావును బుధవారం ఆయన నివాస గృహానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. పార్థసారధిని వెంకటేశ్వర రావు దుశ్శాలువాతో సత్క రించారు.

ముగిసిన హనుమజ్జయంతి ఉత్సవాలు



ముదినేపల్లి, జూన్ 5 : హనుమజ్జయంతి ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఆరు రోజులుగా జరుగుతున్న ముదినేపల్లిలోని శ్రీసువర్చలా సమేత శ్రీభక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల చివరి రోజు భారీ అన్న సమారాధన జరిగింది. బొమ్మినంపాడు ఆంజనేయస్వామి ఆలయంలో పూజల అనం తరం అన్నసమారాధన నిర్వహించారు. టీడీపీ మండల ఉపాధ్యక్షుడు యర్రా రాంబాబు పూజలు జరిపారు.

ఎరువుల గొడౌన్‌లో అపరాల నిల్వ


సెక్రటరిని నిలదీస్తున్న రైతులు

ముదినేపల్లి రూరల్, జూన్ 5: మండలంలోని పెదపాలపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి కార్యాలయంలో ఎలాంటి అనుమతి లేకుండా ఎరువుల గొడౌన్‌లో త్రీసభ్య కమిటీ చైర్‌పర్సన్ మినుములు నిల్వ చేశాడంటూ గ్రామ రైతులు గొడౌన్‌కు తాళం వేయడానికి బుధవారం ప్రయత్నం చేశారు. ఎరువులు నిల్వ చేయాల్సిన గొడౌన్‌లో ఎలాంటి రుసుము చెల్లించకుండా చైర్‌పర్సన్ తనకు చెందిన మినుములు బస్తాలను ఎలా నిల్వ చేశాడంటూ రైతులు పీఏసీఎస్ కార్యదర్శిని నిలదీశారు. అద్దె చెల్లిస్తున్నట్లు తమకు రశీదు చూపాలని డిమాండ్ చేశారు. సదరు కార్యదర్శి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కుటుంబ పాలనకు ప్రజలు స్వస్తి పలికారు

కైకలూరు, జూన్ 5: కుటుంబ పాలనకు ప్రజలు స్వస్తి పలికారని, వారు చేసిన ఆన్యాయాలు, అక్రమాల వల్ల ప్రజలు అఖండ మెజారిటీతో తనను గెలిపించారని కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ఆయన స్వగృహంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ నాయకులు చేసిన తప్పులు వారికి తెలియజేసేందుకు వారి అక్రమాలపై ప్రత్యేక విచారణ చేయిస్తానన్నారు. స్థానిక కోరుకొల్లు సెంటర్‌లో కూల్చివేసిన అబ్దుల్ మసీద్ మార్కెట్‌ను పునర్నించి ఆ ప్రాంతంలో జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేస్తానన్నారు. ఐదేళ్లుగా నియోజకవర్గంలో భయభ్రాంతులకు గురైన వారు స్వేచ్ఛగా జీవించవచ్చన్నారు. రౌడీలను నగర బహిష్కరణ చేసేలా చర్యలు తీసుకుంటానన్నారు. నియోజకవర్గంలో తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని, నష్టాల్లో ఉన్న ఆక్వా పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తానని, కొల్లేరు ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని అన్నారు. కైకలూరులోని ఏలూరు రోడ్డులో డంపింగ్ యార్డు నిర్మించి చెత్త నిర్మూలన కార్యక్రమం చేపడుతానన్నారు. కామినేని శ్రీనివాస్ విజయం సాధించడంతో సంబరాలు నిర్వహించారు. కామినేని ఇంటి వద్దకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి వచ్చిన కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.


కామినేనికి అభినందనలు తెలుపుతున్న కూటమి నేతలు, కార్యకర్తలు, ప్రజలు

ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ


మైనం దుర్గాప్రసాద్


మత్తి అభిషేక్

మండవల్లి, జూన్5: ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షల్లో లోకుమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మైనం దుర్గాప్రసాద్, మత్తి అభిషేక్ ప్రతిభ కనబరిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటేశ్వరరావు విద్యార్థులను బుధవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. పోటీ పరీక్షకు శిక్షణ ఇచ్చిన లక్ష్మి, ఇన్‌చార్జి హెచ్ఎం ఇ.నరసింహారావు, ఉపాధ్యాయులు బి.జనార్థన్, సాయిబాబు విద్యార్థులను అభినందించారు.

కామినేనికి అభినందనల వెల్లువ


ముదినేపల్లిలో వినోద్‌తో కలసి సంబరాలు చేసుకుంటున్న నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు


భైవరపట్నంలో దుర్గాప్రసాద్‌ను సత్కరిస్తున్న టీడీపీ శ్రేణులు


కోరుకొల్లులో సంబరాలు జరుపుకుంటున్న కూటమి నాయకులు

ముదినేపల్లి, జూన్ 5 : కైకలూరు నియోజకవర్గం నుంచి కామినేని విజయంపై హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ బుధవారం ముదినేపల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జ్ కొడాలి వినోద్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గ పార్టీ కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు విజయోత్సవంలో పాల్గొన్నారు. నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు మిఠాయిలు పంచారు. కామినేని విజయంపై ముదినేపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, ప్రధాన కార్యదర్శి బొంగు రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఘన విజయం సాధించిన కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌ను దుర్గా ఆర్ట్స్ అధినేత, సినీ నిర్మాత డాక్టర్ కేఎల్ నారాయణ అభినందించారు. రెండోసారి విజయం సాధించిన కామినేనికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కూటమి విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు నారాయణ అభినందనలు తెలిపారు.

● మండవల్లి : కూటమి బీజేపీ అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఘన విజయంతో మండలంలోని బొల్లారంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కూటమి నాయకులు భైరవపట్నంలో చాపరాల దుర్గాప్రసాద్ సబ్బా బాబి, చాపరాల నాగేశరాఆరవు, భాను ఘనంగా సత్కరించారు. మండలంలో పార్టీ విజయానికి విశేష కృషి చేసిన వీర్ని నూతన వస్త్రాలతో సత్కరించారు. మండవల్లిలో పల్లపోతు సహదేవరావు నల్లిపోయిన రాజేష్, ఆజాద్ ఆధ్వర్యంలో ఇంటింటా స్వీట్ ప్యాకెట్లును పంచారు. ఫ్యాన్‌ను మోటార్ సైకిల్‌కి కట్టి వీరవిహారం చేశారు.

● కలిదిండి : కైకలూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ గెలుపుతో కోరుకొల్లులో కూటమి నాయకులు బుధవారం స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు కేశిరెడ్డి బలరామ్ ఆధ్వర్యంలో కూటమి 164 స్థానాల్లో విజయం సాధించినందుకు గానూ 164 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ

కైకలూరు, జూన్ 5: పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యపడుతుందని కైకలూరు అటవీ శాఖ రేంజర్ కేవీ రామలింగాచారి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం కొల్లేరు పర్యాటక కేంద్రమైన ఆటపాక పక్షుల కేంద్రంలో మొక్కలు నాటారు. ఆటపాక, కోమటిలంక తదితర గ్రామాల నుంచి విద్యార్థులకు పక్షుల కేంద్రంలో పర్యాటక దినోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ సహజ సిద్ధమైన కొల్లేరు సరస్సును కాపాడుకుంటే పక్షులతో పాటు మానవాళికి కూడా ఎంతో దోహదపడతాయని ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కాలుష్య కోరల్లో పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఇళ్ల వద్ద ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించా లన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగం తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడీసీ చైర్మన్ సుబ్బారావు, డీఆర్వో జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.


ఆటపాకలో మొక్కలు నాటుతున్న రామలింగాచారి, సిబ్బంది, విద్యార్థులు

● నూజివీడు టౌన్ : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని, డీఆర్వో హరిగోపాల్ అన్నారు. బత్తులవారిగూడెం నగరవనంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటారు. బత్తులవారిగూడెం గ్రామ సర్పంచ్ ముసునూరు లక్ష్మీకాంతమ్మ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. కాగా నూజివీడు మదుపల్లి తాతయ్య జూనియర్ కళాశాలలో డీఆర్వో ఎం.వీరన్న రాజు, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.స్వర్ణలత మొక్కలు నాటి పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు.

● కలిదిండి : మొక్కలతోనే పర్యావరణం పరిరక్షింపబడుతుందని ఎంపీడీవో దినతేజ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గుర్వాయిపాలెం అమృత సరోవర్ వద్ద ఉపాధి కూలీలతో కలసి కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న గాలి, నేల, నీరు వృక్షాలు జంతువులు, కొండలను కలసి పర్యావరణంగా పిలుస్తుంటామని వీటన్నింటిని రక్షించి భూమి పై ఉన్న సమస్త జీవకోటికి మేలు చేయడమే పర్యావ రణాన్ని పరిరక్షించటమన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వ్యర్థాలను నిషేధించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తిన ఉమామహేశ్వరరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఆనంద్, పంచాయతీ కార్యదర్శి కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికను వేధిస్తున్న యువకుడిపై పోక్సో కేసు

కొయ్యలగూడెం, జూన్ 5: బాలికను వేధిస్తున్న ఓ యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశామని ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు. కొయ్యలగూడెం మండలంలో ఓ గ్రామానికి చెందిన బాలికను దిప్పకాయలపాడుకు చెందిన ప్రవీణ్ అనే యువకుడు ప్రేమించమని వెంటపడి వేధిస్తున్నాడు. బాలికను ప్రేమించకపోతే చంపుతానని బెదిరిం చడంపై ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

క్రైం సమాచారం

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య


ప్రవీణ్(ఫైల్)

పెదవేగి, జూన్ 5 : ఎన్నికలు ఓ యువకుడి ఆత్మహత్యకు దారితీసిన ఘటన పెదవేగి మండలంలో జరిగింది. గార్లమడుగు పంచాయతీ సూర్యారావుపేటకు చెందిన యలమంచిలి సూర్యప్రకాశరావు కుమారుడు ప్రవీణ్ (28) బుధవారం ఉదయం ఇంటి సమీపంలోని తోటలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి పెదవేగి పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాలివి.. ప్రవీణ్ అప్పుల పాలవ్వగా బుధవారం ఉదయం అప్పు ఇచ్చిన వ్యక్తులు ఇంటికి వచ్చి.. సొమ్ముకోసం డిమాండ్ చేసి వెళ్లారు. కొంతసేపటికి ప్రవీణ్ ఇంటి సమీపంలో ఉన్న తోటలోకి వెళ్లి ఎంతసేపటికీ రాకపోవడంతో తండ్రి తోటలోకి వెళ్ళి చూడగా చెట్టుకు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. చుట్టుపక్కలవారి సాయంతో చెట్టునుంచి దించగా అప్పటికే మృతిచెందాడు. దీనిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఈ విషయాన్ని టీడీపీ నేతలపైకి నెట్టడానికి వైసీపీ ప్రయత్నిస్తోంది. టీడీపీ నాయకుల వేధింపుల కారణంగానే పార్టీ కార్యకర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడని తాజా మాజీ ఎమ్మె ల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మీడియా ముఖంగా చెప్పడం గమనార్హం. ప్రవీణ్ రూ.15లక్షలకుపైగా సొమ్మును సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపుపై పందెం కాశాడని, వైసీపీ ఓడిపోవడంతో ఆ సొమ్ము మొత్తం పోయింది. దీంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడని గ్రామస్థులు చెబుతున్నారు.

కొట్లాటలో ముగ్గురిపై కేసు

పాలకోడేరు, జూన్ 5: పాతగొడవలు పురస్కరించుకుని కొట్లాట జరిగిన విషయంపై కుముదవల్లి గ్రామానికి చెందిన గోడి థామస్‌సుధాకర్ ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేశామని పాలకోడేరు ఎస్ఐ నాళం శ్రీనివాసరావు తెలిపారు. వివరాలివి.. గ్రామానికి చెందిన గోడి థామస్ సుధాకర్ మంగళవారం కౌంటింగ్ అనంతరం ఇంటికి వెళ్తన్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన లాజరు, పోతురాజు అశోక్, ఈది సోని అనే ముగ్గురు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. భీమవరం ఆసుపత్రిలో చేరగా ఆసుపత్రి నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.